GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID :sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 03-04-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# ఇందిరమ్మ ఇళ్ల ఊసే లేదు...కొత్త పింఛన్ల జాడే లేదు

- సంవత్సరాలలో కాని అభివృద్ధి.... రోజుల్లో అవుతుందా..!
- ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లండి
- గ్రామ సమస్యల పరిష్కారం కోసం ప్రధాన డిమాండ్లు తో అధికారులకు వినతి
- వినతి పత్రం అందించిన సామాజిక కార్యకర్త తక్కెళ్ళ నాగార్జున

**క్రైమ్ మిర్రర్, నేరేడుచర్ల**

కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెక్కి సుమారు మూడు సంవత్సరాలు కావస్తున్న నెరవేరిని హామీలు 99 రోజుల్లో నెరవేరుతాయా అని సామాజిక కార్యకర్త తక్కెళ్ళ నాగార్జున అన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈరోజు 99 రోజుల ప్రణాళికలో స్థానిక జానాలదిన్న గ్రామపంచాయతీలో స్పెషల్ ఆఫీసర్ సంధ్యా, ఇంచార్జి కార్యదర్శి ఉదయ్ కు గ్రామ సమస్యలపై వినతిపత్రం అందించారు.అందని హామీలతో మహిళా సాధికారత మహాలక్ష్మి పథకం అందని ద్రాక్ష లాగా గృహ జ్యోతి బాధ్యతలు ఎక్కువయ్యాయని గ్రామల్లో ఇందిరమ్మ ఇల్లు ఊసే లేదని,కొత్త పింఛన్లు లెవ్వని ప్రజా పాలన పెట్టిన దరఖాస్తులు ఇంకా అలానే ఉన్నాయని అన్నారు. 15 ఫైనాన్స్ లో వచ్చిన నిధులతోటి గ్రామాన్ని బలోపితం చేసుకోవాలని వార్డుల సమస్యల పరిష్కారానికి పక్కా యాక్షన్ ప్లాన్‌తో ముందుకెళ్లాలని, మెరుగైన వసతులు కల్పించాలని పాలకవర్గాన్ని కోరారు. వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలకి బోరింగుల మరమ్మత్తులు నల్లాలు లీకులు కాకుండా చర్యలు తీసుకోవాలని స్మశాన వాటిక మరమ్మత్తులు చేయాలనీ ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల ప్రత్యేక పారిశుధ్య పనులను బాధ్యతగా చేయాలని మొక్కుబడిగా కాకుండా పక్క ప్రణాళికతో చేయాలని వారు కోరారు.కొత్త పెన్షన్ల అర్హులైన గ్రామ ప్రజలకి పెన్షన్ల గురించి తెలియపర్చాలని రేషన్ కార్డులు ఫ్రీ కరెంటు అవగాహన కల్పించాలని,మహిళల రక్షణ కోసం వార్డుల్లోని ముఖ్య కూడళ్లలో సోలార్ వీధిలైట్ల ఏర్పాటు చేయాలనీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అర్హులైన వారి జాబితా లిస్టులో చేర్చాలని అలాగే క్లీన్ అండ్ గ్రీన్ లో భాగంగా ఊరిని పరిశుభ్రంగా, అందంగా తీర్చిదిద్దడంలో అధికారులు, ప్రజాప్రతినిధుల సామాజిక కార్యకర్తలు గ్రామ పెద్దలు సమిష్టి కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు సమయపాలన పాటించాలి

- రామన్నపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ
- ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలి...
- ఆసుపత్రి పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలి...
- వైద్యులు సమయపాలన పాటించాలి...
- యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

5లో

# కాట శ్రీనివాస్ గౌడ్ "సవాలును భగ్నం" చేసిన పోలీసులు

- శివాలయానికి వెళ్లకుండా కాట శ్రీనివాస్ గౌడ్ కి అడ్డు కట్ట
- శివాలయ ఛాలెంజ్ డే రోజు హై డ్రామా... కాట గృహనిర్బంధం, కార్యకర్తల ఆందోళన
- గుడిలో తేల్చుకుందాం అన్న కాటడ ఇంటి దగ్గరే పోలీసులు కట్టడి
- తోపులాట లొ కాట శ్రీనివాస్ కి స్వల్ప గాయాలు
- ఛాలెంజ్ డేనే ట్విస్ట్-కాటను అడ్డుకుని గృహనిర్బంధం చేసిన పోలీసులు
- పటాన్ చెరులో టెన్షన్ తార స్థాయికి కాటను నిలువరించిన పోలీసులు, తోపులాట
- శివాలయానికి బయలుదేరిన కాటకు అడ్డుకట్ట వేసి నార్సింగ్ పీఎస్‌కు తరలింపు

# చిత్రపురి కాలనీలో వైభవంగా హనుమాన్ జయంతి శోభాయాత్ర

**భక్తుల సందడి ఆధ్యాత్మికోత్సాహంతో మారుమోగిన వీధులు**



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ )** చిత్రపురి కాలనీలో హనుమాన్ జయంతి సందర్భంగా భక్తిశ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా శ్రీ వీర హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. ఈ శోభాయాత్రను స్థానిక ప్రముఖులు శ్రీ వల్లభనేని అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించగా, కాలనీలో భక్తి పరవశం వెల్లివిరిసింది. కార్యక్రమం ప్రారంభానికి ముందు వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం మంగళవాయిద్యాలు, జై శ్రీరామ్ నినాదాలతో శోభాయాత్ర హెచ్ఐజీ ప్రాంతం నుంచి ప్రారంభమైంది. ఎంఐజీ, డూప్లిక్స్ ప్రాంతాల మీదుగా ఎల్ఐజీ రామాలయం వరకు సాగిన ఈ యాత్రలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. యువత బైక్ ర్యాలీలతో సందడి చేయగా, చిన్నారులు, మహిళలు, వృద్ధులు భక్తి గీతాలు పాడుతూ యాత్రలో పాల్గొనడం విశేషం. కొంతమంది కళాకారులు కర్రసాము, భజనలు ప్రదర్శిస్తూ భక్తులను అలరించారు. మార్గమధ్యంలో భక్తులకు పానీయాలు, ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ శోభాయాత్రతో చిత్రపురి కాలనీ అంతటా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని, భక్తి భావనలు ఉట్టిపడిన వేడుకగా నిలిచింది. హనుమాన్ జయంతి వేడుకలు కాలనీలో సామరస్యాన్ని, ఐక్యతను మరింత బలపరిచాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో చిత్రపురి మాజీ అధ్యక్షులు వల్లభనేని అనిల్ కుమార్, మాజీ సెక్రెటరీ దొరై, మాజీ కౌన్సిలర్ వల్లభనేని హైమాంజలి, కమిటీ సభ్యులు రఘు, లలిత, రమేష్, అలహరి, వేణు తదితరులు పాల్గొని శోభాయాత్రను విజయవంతం చేశారు. స్థానిక ప్రజలు స్వచ్ఛందంగా సహకరించి కార్యక్రమాన్ని మరింత వైభవంగా తీర్చిదిద్దారు...

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మునగాల తుర్కపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో సర్దార్ సర్వాయి పాపన్న 316 వ వర్ధంతి వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన వలిగొండ మండల ప్రధాన కార్యదర్శి పల్సం స్వామి,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన వీరుడు సామాజిక న్యాయం కోసం చేసిన త్యాగాలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం నాయకులు పల్సం పాండు బొమ్మగాని రామచంద్రు పల్సం చంద్రమౌళి పల్సం మచ్చగిరి పల్సం లింగస్వామి నేలపట్ల యాదయ్య పల్సం విష్ణుగ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీశైలం సల్ల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# బివిఆర్ఐటి లో ఉల్లాసంగా 'అథినీస 2 26' వేడుకలు

**నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 02:** నర్సాపూర్‌లోని బి.వి.రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో 'అథినీస్ 2ఖ26' పేరుతో నిర్వహించిన సాంస్కృతిక వేడుకలు గురువారం సాయంత్రం ఘనంగా, ఉల్లాసవంతంగా సాగాయి. విద్యార్థుల ఉత్సాహం, కళాత్మక ప్రదర్శనలతో కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల ప్రిన్సిపాల్ డా. సంజయ్ దూబే, డైరెక్టర్ డా. లక్ష్మీ ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువులకు మాత్రమే పరిమితం కాకుండా, మానసిక ఉల్లాసం కోసం ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు అవసరమని తెలిపారు. ప్రతి ఏడాది ఖర్చుతో సంబంధం లేకుండా విద్యార్థుల ఆనందం కోసం ఈ తరహా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. సంగీత నృత్య కార్యక్రమాల్లో ప్రముఖ ప్లేబ్యాక్ గాయకులు రామ్ మిరియాల, గాయని కుమారి రీనా లిసా పాల్గొని క్లాసికల్ మరియు వెస్టర్న్ పాటలతో విద్యార్థులను అలరించారు. డీజే డాన్స్ ప్రోగ్రామ్‌లు విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని నింపాయి. ఈ వేడుకలో సంగీత దర్శకుడు వివేక్ సాగర్, గాయని కృతి, ప్లేబ్యాక్ సింగర్ కళ్యాణ్ వసంత్, సంగీత దర్శకుడు శాండిల్య పిసాపతి తదితరులు పాల్గొని విద్యార్థుల ప్రదర్శనలను ప్రోత్సహించారు. నృత్య పోటీలకు డాక్టర్ శ్రావ్య మానస న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. అథినీస్ 2ఖ26 కన్వీనర్‌గా డాక్టర్ బి. బంగారు రాజు, డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. కళాశాల మేనేజర్ బి. బాపి రాజు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ టి.ఎల్.ఎన్. సురేష్ పర్యవేక్షణలో వేడుకలు విజయవంతంగా సాగాయి. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాధిపతులు, డీన్లు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సాహభరిత వాతావరణంలో 'అథినీస్ 2ఖ26' విజయవంతంగా ముగిసింది.





# శివన్నగూడెంలో ఘనంగా 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' గ్రామసభ.

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్) :** నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం, శివన్నగూడెం గ్రామంలో గురువారం 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' (99 రోజుల కార్యాచరణ ప్రణాళిక)లో భాగంగా, గ్రామసభ అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడింది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో, భాగంగా గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రధానంగా చర్చించారు. గ్రామ సర్పంచ్ రాపోలు యాదగిరి అధ్యక్షతన, జరిగిన ఈ సభలో ప్రభుత్వ పథకాల అమలు, లబ్ధిదారుల ఎంపిక గ్రామంలో చేపట్టాల్సిన, అత్యవసర అభివృద్ధి పనుల గురించి చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రజా పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడమే, ఈ 99 రోజుల కార్యాచరణ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం, మరుగున పడిన పనుల కోసం, సొంత నిధులతో అయినా అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. ప్రజలు చెప్పుకునే ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతానని, నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పాటు పడుతానని అన్నారు. అనంతరం ప్రభుత్వ లక్ష్యాలను, ప్రగతి ప్రణాళిక వివరాలను గ్రామస్థులకు వివరించారు. గ్రామసభలో ప్రజల నుండి వినతులను స్వీకరించడంతో పాటు, గ్రామ సమస్యల గుర్తింపు, వాటి పరిష్కార మార్గాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పారదర్శకత పాటిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్ పాల్గొని, ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తూ, ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి లక్ష్మి, పాలక వర్గం, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, వీఓలు పాల్గొన్నారు..

# గడ్డి ట్రాక్టర్ బోల్తా, ఒకరికి గాయాలు.

**మర్రిగూడ (క్రైమ్ మిర్రర్):** అతివేగం ఒకరి ప్రాణాల మీదకు తెచ్చిన ఘటన, మర్రిగూడ చౌరస్తాలో చోటుచేసుకుంది. గురువారం మధ్యాహ్నం జరిగిన, రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం.. కొండూరు గ్రామానికి చెందిన దండుగుల కృష్ణ, తన యునికాన్ బైక్ పై యరగండ్లపల్లి నుండి, మర్రిగూడ మీదుగా స్వగ్రామానికి బయలుదేరారు. మధ్యాహ్నం సుమారు 01:30 గంటల సమయంలో, మర్రిగూడ చౌరస్తా వద్దకు చేరుకోగానే, ఎదురుగా గడ్డి లోడుతో వస్తున్న సోనాలిక ట్రాక్టర్, అతి వేగంగా టర్నింగ్ లో మలుపు తిప్పడంతో, కృష్ణ బైక్‌ను బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కృష్ణకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడి అన్న కుమారుడు రామ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, పోలీసులు కేసు నమోదు చేశారు. ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంపై విచారణ చేపడుతున్నట్లు, మర్రిగూడ ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపారు.



# బహుజన రాజ్యస్థాపకుడు సర్వాయి పాపన్న గౌడ్

**బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి**



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా పైనంపల్లి గ్రామంలో వారి విగ్రహానికి పూలమాలవేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది,ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ మొఘల్ రాజు అప్పటి పాలకుల, అంతకంతకు పెరుగుతున్న ఆధిపత్యాన్ని అంతం చెయ్యాలని, తాబేదారులు,జమీనుదారులు, జాగీర్దారులు, దొరలు, భూస్వాములు చేసే దురాగతాలను గమనించి గోల్కొండ కోటపై బడుగువారి జెండాను ఎగురవేయాలని నిర్ణయించి ఆ దిశగా ప్రస్థానం ప్రారంభించారని అయితే పాపన్నకు ఎలాంటి వారసత్వ నాయకత్వం కాని,ధనంకాని, అధికారం కాని అన్నారు,గెరిల్ల సైన్యాన్ని తయారు చేసి,ఆ సైన్యం ద్వారా మొగల సైన్యం పై దాడి చేసి, తన సొంత ఊరు ఖిలాషాపూర్ ని రాజధానిగా చేసుకొని,1675 లో సర్వాయి పేటలో తన రాజ్యాన్ని స్థాపించాడనీ అన్నారు ,ఒక్కో ప్రాంతాన్ని ఆక్రమించి విజయ దుర్గాలు నిర్మించారని,1678 వరకు తాటికొండ, వేములకొండలను తన ఆధీనంలోకి తెచ్చుకొని దుర్గాలను నిర్మించారని,ఒక సామాన్య వ్యక్తి శతృదుర్భేధ్యమైన కోటలను వశపర్చుకోవడం అతని వ్యూహానికి నిదర్శనం అని అన్నారు,సర్వాయిపేట కోటతో మొదలుపెట్టి దాదాపు 20 కోటలను తన అధీనంలోకి తెచ్చుకున్నాడు. అతని ఆలోచనలకు బెంబేలెత్తిన భూస్వాములు, మొగలాయి తొత్తులైన నిజాములు,కుట్రలు పన్ని సైన్యాన్ని బలహీనపర్చారనీ,ఒక్కో మెట్టు ఎక్కుతూ దాదాపు 12 వేల సైనికులను సమకూర్చుకొని ఎన్నో కోటలను జయించి చివరకు గోల్కొండ కోటను స్వాధీనపర్చుకొని 7 నెలలపాటు అధికారం మరియు తెలంగాణలో మొగలాయి విస్తరణను తొలిసారిగా అడ్డుకున్నది సర్వాయి పాపన్నే అని అన్నారు,ఈ కార్యక్రమంలో బీజేపీ మండల కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, రాష్ట్ర మైనారిటీ నాయకుల షేక్ శర్ఫుద్దీన్,మండల నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం,కొండా హర్షవర్ధన్, తంగెళ్ళ సతీష్,పుట్టా సత్యనారాయణ,తదితరులు పాల్గొనడం జరిగింది

## పంతంగిలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**చౌటుప్పల్,ఏప్రిల్ 02,క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని హనుమాన్ దేవాలయంలో హనుమాన్ కి ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించారు. హనుమాన్ శోభాయాత్రకు అడుగడుగున భక్తులు స్వాగతం పలికారు. జై హనుమాన్, జై శ్రీరామ్ నినాదాలతో గ్రామం పురవీధులలో మారుమ్రోగింది. హనుమాన్ శోభాయాత్రలో ప్రజలతో కలిసి సిఐ మన్మధ కుమార్ పాల్గొన్నారు. హనుమాన్ శోభాయాత్రలో గ్రామ పెద్దలు,హనుమాన్ భక్తులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మోకాళ్ళు లేదా తుంటి నొప్పితో బాధ బాధపడుతున్న వారికి అతి తక్కువ ఖర్చుతో యశోద హాస్పిటల్ హైదరాబాద్ సోమాజిగూడ లో రోబోటిక్ కీలు మార్పిడి శస్త్రచికిత్స



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రోబోటిక్ కీలు మార్పిడి శస్త్రచికిత్సలలో 15 సంవత్సరాలకు పైగా అనుభవం కలిగిన యశోద హాస్పిటల్ హైదరాబాద్ సోమాజిగూడ కి చెందిన ప్రముఖ కీలు మార్పిడి శస్త్రచికిత్స ఆర్థరోస్కోపీ మరియు ట్రామా నిపుణులు డా.అభిషేక్ బర్లీ మాట్లాడుతూ ఇటీవలే కాలంలో ఖమ్మం ప్రాంతం నుండి పి సురోచనా , టీ దేవచ్చమ్మ విపరీతమైన మోకాళ్ళ నొప్పితో మరియు బి రాజు తుంటి నొప్పితో బాధపడుతు యశోద హాస్పిటల్ సోమాజిగూడ కి రావడం జరిగిందని వారికి సర్జికల్ ప్రొఫైల్ చేసిన తర్వాత అధునిక సదుపాయలతో అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించమని తెలిపారు. ఒక్కసారి మోకాళ్ళు లేదా తుంటి మార్పిడి చేయించుకుంటే సుమారుగా 30 సంవత్సరాలు వరకు మళ్ళీ ఆపరేషన్ తో పని లేకుండా ఉంటుందన్నారు.ఒక నెల వరకు ఫిజియోథెరపీ చేపించుకోవాలని సూచించారు.బాడీ ఫిట్నెస్ ను బట్టి ఒకేసారి రెండు మోకాళ్ళకు ఒకసారి ఆపరేషన్ చేయొచ్చని పేర్కొన్నారు.చాలామంది ఆపరేషన్ ఫెయిల్ అయిద్దామో దాని వల్లన అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందేమో అని భయపడతారు అలాంటి అపోహాలు ఏమి పడద్దని ఆపరేషన్ చేసిన తర్వాత 24 గంటల్లో లేచి నడవచ్చని అన్నారు.ఆపరేషన్ చేయించుకున్న వారు కన్సేషన్ డాక్టర్ కొరకు హైదరాబాద్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఖమ్మం చుట్టుపక్క పరిసరాల ప్రాంత వాసులకు ప్రతి నెల మొదటి గురువారం ఎమ్మెన్ (ఆర్థో) డాక్టర్ అందుబాటులో ఉంటారని కావున సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఇతీ. జి విక్రమ్ కుమార్ శ్రీధర్ రావు బాల కృష్ణ నవీన్ నాగార్జున పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన

**సర్పంచ్ కాటం వెంకటేశం**



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామంలో బుధవారం రోజున భైరవని చంద్రయ్య అనారోగ్యంతో మరణించారు, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించిన గ్రామ సర్పంచ్ కాటం వెంకన్న మరియు వారి వెంట ఉప సర్పంచ్ ఓర్సు సైదులు, మాజీ ఉపసర్పంచ్ ఏర్పుల నరసింహ ,వార్డ్ మెంబర్లు సాగర్ల నాగరాజు కుర్రు యాదయ్య, ఆనగంటి నరేష్, మరియు ఈరటి వెంకన్న, భైరవుని చందు, పొట్లపల్లి లింగస్వామి, నివాళులర్పించారు.

# 18 వ వార్డులో ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక పై అవగాహన

**18 వ వార్డు కౌన్సిలర్ బుడ్డ సురేష్**

**చౌటుప్పల్,ఏప్రిల్ 2,క్రైమ్ మిర్రర్ :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు 18వ వార్డు, పట్టు పరిశ్రమ స్థలం దివిస్ వాటర్ ప్లాంట్ వద్ద చౌటుప్పల్ మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ బుడ్డ సురేష్ అధ్యక్షతన సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జి వెంకట్రామిరెడ్డి పాల్గొని ప్రభుత్వం నుంచి ప్రజలకు అందుతున్న పలు సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ 18వ వార్డ్ కౌన్సిలర్ బుడ్డ సురేష్ మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వార్డు ప్రజలతో చర్చించి,అర్హులైన ప్రతి పేదవారికి పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ వార్డు సభల ద్వారా వార్డు అభివృద్ధికై ప్రజల సమస్యలను తెలుసుకుని, పరిష్కార మార్గాలు కనుగొనాలని సూచించారు. అనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలతో చర్చ నిర్వహించి, లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించారు. ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి, గృహజ్యోతి, పెన్షన్లు, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, మహిళా శక్తి, రైతు భరోసా, మహిళా సంఘాల వడ్డీ, రుణాలు, పీఎం ఘర్ సోలార్ తదితర పథకాల వివరాలను సంబంధిత శాఖల అధికారుల ద్వారా ప్రజలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి, 18 వ వార్డు కౌన్సిలర్ బుడ్డ సురేష్, జిల్లా,మున్సిపాలిటీ నాయకులు, వార్డు అధ్యక్షులు, వార్డు నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు....

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్:** హనుమాన్ జయంతి సందర్భంగా మాదాపూర్ డివిజన్ లో నీ గుట్టల బేగంపేట్ లో జీ. బీ.డబ్ల్యూ.వై. అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా పూజ నిర్వహించి అనంతరం పానకం భక్తులకి పంచారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి జైశ్రీరామ్ అంటూ, జై హనుమాన్ అంటూ నినాదాలు తీస్తూ ప్రసాదలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జీ. బీ.డబ్ల్యూ.వై. అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## 20వ వార్డులో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

- 20వ వార్డు కౌన్సిలర్ ఎండి హన్ను



**చౌటుప్పల్,ఏప్రిల్ 2, క్రైమ్ మిర్రర్ :** ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ లో భాగంగా చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 20వ వార్డులో మున్సిపల్ కమిషనర్ ట్రైని ఎస్ స్వప్న, వార్డ్ ఆఫీసర్ దంతాల పవన్, వార్డ్ కౌన్సిలర్ మొహమ్మద్ హాన్ను భాయ్ అధ్యక్షతన కార్యక్రమమును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాబోవు రోజుల్లో జరగవలసిన కార్యచరణ, 20వ వార్డులో ఉన్నటువంటి సమస్యలు వాటి పరిష్కారాల గురించి వార్డు ప్రజల సమక్షంలో చర్చించడం జరిగింది. అర్హులైన వారికి పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు, గ్యాస్ కనెక్షన్ సబ్సిడీ ,ఉచిత కరెంటు, ముఖ్యంగా దోమలు, పందులు, కోతుల నివారణ అదేవిధంగా స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణం, నాగులకుంట డెవలప్మెంట్ గురించి చర్చించి, తీర్మానించడం జరిగినది. అదేవిధంగా 20వ వార్డులో ఉన్న యూపీఎస్సీ పాఠశాల ప్రస్తుతం ఎనిమిదో తరగతి వరకు ఉన్నది ఇందులో రానున్న విద్యా సంవత్సరానికి 9,10వ తరగతులకు అనుమతులు ఇవ్వవలసిందిగా కోరారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ కౌన్సిలర్ బాబా షరీఫ్, వార్డు అధ్యక్షులు ఉడుగు వెంకటేశం, వహీద్ భాయ్, మైనారిటీ నాయకులు ఎండీ ఆరిఫ్, రఫీ,షాది ఖానా చైర్మన్ కరీం, అతర్ పాషా, షాది ఖానా మాజీ చైర్మన్ ఎజాస్ పాష, ఊడుగు శివ, ముషీర్, ఆమీర్, ఫయాజ్,అబ్బు,ఘని తదితరులు పాల్గొన్నారు.

## 9వ వార్డులో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పై అవగాహన

- చౌటుప్పల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్

**చౌటుప్పల్,ఏప్రిల్ 2,క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన కొరకు చౌటుప్పల్ మున్సిపాలిటీ 9వ వార్డులో వార్డు లో గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రాణాలళిక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా చౌటుప్పల్ జి వెంకటరామిరెడ్డి, మున్సిపాలిటీ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ లు పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వార్డు ప్రజలతో చర్చించారు.ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి పేదవారికి అందే విధంగా ఈ వార్డు సభలు నిర్ణయించాలని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన వివిధసంక్షేమ పథకాలపై వార్డు ప్రజలతో చర్చించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిపొందిన లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించారు. ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి, గృహజ్యోతీ, పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, మహిళా శక్తి, రైతు బరోసా, మహిళా సంఘాల వడ్డీ రుణాలు తదితర పథకాలను సంబంధిత శాఖల అధికారుల నుండి అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ వెంకటరామిరెడ్డి , నాయకులు మోగదాల రమేష్ గౌడ్, వార్డు అధ్యక్షులు, వార్డు నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా 'హనుమాన్ జయంతి వేడుకలు'..!!

- జై శ్రీరామ్ నినాదాలతో మర్మోగిన ఆలయ ప్రాంగణం
- విశేష అభిషేక పూజలతో పాటు హనుమాన్ కావచహవనం పూజలు
- తంగలపల్లి కోటేశ్వర చారి స్వప్న దంపతుల అన్న వితరణ

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే భక్తులు అంజన్న ఆలయాలకు బారులు తీరి పూజలు చేశారు. స్వామి వారికి ఉదయం విశేష అభిషేక పూజలతోపాటు హనుమాత్ కవచహవనం పూజలు నిర్వహించారు. అనంతరం వరంగల్ పట్టణానికి చెందిన తంగలపల్లి కోటేశ్వర చారి స్వప్న దంపతులు అన్న వితరణ చేశారు.ఈ పూజలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. హనుమంతుడిని సంకటమోచనుడిగా భావించే భక్తులు, ఆయనను భక్తి శ్రద్ధలతో పూజిస్తే కష్టాలు, బాధలు, దుఃఖాలు తొలగిపోతాయని నమ్ముతారు. చిరంజీవిగా ఇప్పటికీ భూమిపై ఉన్న దేవుడిగా ఆయనను విశ్వసిస్తారు. అందుకే హనుమాన్ జయంతి రోజున చేసే పూజలకు ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉంది. సింధూరంతో పూజించడం, అరటి పండ్లు, బెల్లం నైవేద్యంగా సమర్పించడం శుభప్రదంగా భావిస్తారు. ముఖ్యంగా "ఓం హం హనుమతే నమః" మంత్రాన్ని జపించడం ద్వారా ఆర్థిక, ఆరోగ్య, కుటుంబ సమస్యలు తొలగుతాయని విశ్వాసం. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వంగల సత్యనారాయణ చారి మాట్లాడుతూ..



మహాబలుడు శ్రీరామ దూత దాశ భక్తికి ప్రతినిధి హనుమన్ జయంతి నేడు అత్యంత వైభవంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు హనుమంతుని కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## 16 వ వార్డులో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక పై అవగాహన

- 16 వ వార్డు భత్తుల జయమ్మ దాసు

**చౌటుప్పల్,ఏప్రిల్ 2,క్రైమ్ మిర్రర్ :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు 16వ వార్డు లో చౌటుప్పల్ మున్సిపాలిటీ 16వ వార్డు కౌన్సిలర్ భత్తుల జయమ్మ దాసు అధ్యక్షతన సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం నుంచి ప్రజలకు అందుతున్న పలు సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ వార్డ్ కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసు మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వార్డు ప్రజలతో చర్చించి,అర్హులైన ప్రతి పేదవారికి పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ వార్డు సభల ద్వారా వార్డు అభివృద్ధికై ప్రజల సమస్యలను తెలుసుకుని, పరిష్కార మార్గాలు కనుగొనాలని సూచించారు. అనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలతో చర్చ నిర్వహించి, లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించారు. ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి, గృహజ్యోతి, పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మహిళా శక్తి, రైతు భరోసా,



మహిళా సంఘాల వడ్డీ, రుణాలు, పీఎం ఘర్ సోలార్ తదితర పథకాల వివరాలను సంబంధిత శాఖల అధికారుల ద్వారా ప్రజలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో 16 వ వార్డు కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసు , ఇందిరమ్మ హౌసింగ్ లోన్ ఆఫీసర్ కళ్యాణి, జిల్లా,మున్సిపాలిటీ నాయకులు, చిక్కా నరసింహ, బండారు నరసింహ,వార్డు అధ్యక్షులు, అంగన్వాడి ఉపాధ్యాయులు సఫియా, మల్లమ్మ, వార్డు నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో గ్రామసభ

**ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు గురించి వివరించిన చల్ల రమేష్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులే కాక ప్రతి ఒక్కరూ సహకరించాలని కాంగ్రెస్ పార్టీ సూరారం గ్రామశాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలో జరిగిన గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలతో పాటు కొత్తగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తుందన్నారు. అలాగే వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. గృహజ్యోతి, గ్యాస్ సిలిండర్ కు రూ 500 సబ్సిడీ, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి, తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాని అర్హులైన వారికి కూడా ప్రభుత్వం త్వరలోనే అమలు చేస్తుందని తెలియజేశారు. ఇటీవలే రైతు భరోసా పంటల పెట్టుబడి సాయాన్ని ఎకరా లోపు పొలం ఉన్న రైతులకు ఇవ్వడం జరిగిందని, మిగతా రైతులకు కూడా దశలవారీగా రైతు భరోసా డబ్బులు వారి ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల శంకరమ్మ, ఉపసర్పంచ్ చల్ల చిన్నన్న, వార్డ్ సభ్యులు, గ్రామ కార్యదర్శి అంజలి, ప్రజాప్రతినిధులు మరియూ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# "పది"పరీక్ష కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

- 'పది' పరీక్షలు ముగిసే వరకు వసతులు కల్పించాలి...
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు

**యాదాద్రి జిల్లా,ఏప్రిల్ 2, క్రైమ్ మ్ మిర్రర్:** పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు.గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ భాస్కరరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పరీక్షా కేంద్రంలో నిర్వహణ ఏర్పాట్లు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షా కేంద్రంలో పది పరీక్షలు ముగిసే వరకు తాగునీరు, విద్యుత్, ఫ్యాన్లు తదితర అంశాల గురించి అడిగి తెలుసున్నారు. విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలు ముగిసే వరకు వసతులు కల్పించాలన్నారు. పరీక్ష పూర్తయిన తర్వాత పోలీస్ బందోబస్తుతో పరీక్ష పేపర్లను జాగ్రత్తగా తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్, యం పి డి ఓ,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసరంలో రక్తదానంతో ప్రాణం కాపాడిన యువకులు

**రామకృష్ణాపూర్ ఏప్రిల్ 2 (క్రైమ్ మిర్రర్):** ప్రమాదంలో గాయపడిన మహిళకు అత్యవసర సమయంలో రక్తదానం చేసి ఇద్దరు యువకులు మానవత్వాన్ని చాటుకున్నారు. మందమర్రి పట్టణానికి చెందిన సింగరేణి కార్మికుడు మాసు తిరుపతి తల్లి లక్ష్మి ఇంట్లో కింద జారి పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి.



ఆమెను కుటుంబ సభ్యులు వెంటనే సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి శస్త్రచికిత్స కోసం 'ఏ పాజిటివ్' రక్తం 2 యూనిట్లు అవసరమని సూచించారు.రక్తం కోసం కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతుండగా, రామాలయం ప్రాంతానికి చెందిన షారుక్ రాజుకు సమాచారం అందించారు. ఆయన రామాలయం యూత్ ఆర్గనైజేషన్ సొసైటీ ప్రధాన కార్యదర్శి దండు సదానందంకు వివరాలు తెలియజేశారు. వెంటనే స్పందించిన సదానందం, మందమర్రికి చెందిన కే. తిరుపతి మిత్రుడితో కలిసి గురువారం ఆసుపత్రిలో లక్ష్మికి 2 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు.సమయానికి రక్తం అందడంతో లక్ష్మికి చికిత్స సకాలంలో కొనసాగింది. రక్తదానం చేసిన యువకులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఎవరికైనా రక్తం అవసరమైతే 9133930348 నంబర్‌కు సంప్రదించాలని సదానందం తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు సమయపాలన పాటించాలి

- రామన్నపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ
- ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలి...
- ఆసుపత్రి పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలి...
- వైద్యులు సమయపాలన పాటించాలి...
- యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి





**యాదాద్రి జిల్లా, ఏప్రిల్ 2,క్రైమ్ మిర్రర్ :** ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది అందరూ అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని, అలాగే వైద్యులు తప్పనిసరి సమయపాలన పాటించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురువారం రామన్నపేట మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆకస్మిక తనిఖీ నిర్వహించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రి పరిధిలోని ఎమర్జెన్సీ, మెడికల్, లేబర్ రూమ్, ఇన్ పేషెంట్ వార్డులను తిరుగుతూ వార్డులో ఉన్న పేషంట్లతో మాట్లాడుతూ డాక్టర్, సిబ్బంది వైద్యం మంచిగా అందిస్తున్నారా, సమయానికి మందులు ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.ఆస్పత్రిలోని వార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. చికిత్స పొందుతున్న రోగులకు అందిస్తున్న వైద్యం గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు ఓ.పి కి ఎంతమంది వస్తున్నారని ఆరా తీశారు. సిబ్బంది అందరూ సమయపాలన పాటిస్తూ ఆసుపత్రికి వచ్చే రోగులకు సమయానికి వైద్య సేవలు అందించాలని అన్నారు. అవసరమైన మందులు అన్ని అందుబాటులో ఉంచుకోవాలని, కాల పరిమితి అయిపోయిన మందులను తొలగించాలని సూచించారు.ప్రతి నెల ఆసుపత్రిలో ఎన్ని డెలివరీ లు జరుగుతున్నాయని ఆరా తీస్తూ,ఈ నెలలో ఎన్ని ఈ.డి.డి లు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలతో తరచూ మాట్లాడుతూ వారి ఆరోగ్యం ఎలా ఉందని ట్రాక్ చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల టెస్టులు చేస్తున్నారని గర్భిణీలకు ఆశ వర్కర్ లు అవగాహన కల్పించి అందరూ కూడా 100 శాతం డెలివరీ లు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగేలా చూడాలని అన్నారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండాలని పరిసరాలలో మట్టి ,చెత్త తొలగించి చెట్ల మొక్కలు నాటలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా,,మనోహర్, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి రథ సారథి మంత్రి సీతక్క

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** ప్రజా పాలనలో ప్రగతి రథసారధి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్క అని సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ములుగు జిల్లా అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు.మంత్రి సీతక్క సారథ్యంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి వెలుగులు సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతున్నాయని అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభలలో ఇప్పటివరకు తమ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు చేసిన అభివృద్ధి అందించిన పథకాల వివరాలను తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రణాళికాబద్ధంగా ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తమ గ్రామాభివృద్ధికి ఇతోదికంగా కృషిచేసిన మంత్రి సీతక్కకు ప్రజల తరపున సాంబశివరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో పంచాయతీరాజ్ స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి గ్రామ పంచాయతీ ఇంచార్జి కార్యదర్శి ఎట్టి. రాంబాబు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు స్థానిక కాంగ్రెస్ నాయకులు ధూళిపాల బాలకృష్ణ,కటుకూరి శేషయ్య, లక్కీ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు షేక్ మైనుద్దీన్ పెసా మొబిలైజర్ దబ్బులు ముత్యాలరావు మాజీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ జిల్లా మెంబర్ రాజమల్ల సుకుమార్ స్థానిక గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ పూజ

- హాజరైన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్ ఏప్రిల్ 2, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** మన్సురాబాద్ డివిజన్ పరిధిలోని జడ్జెస్ కాలనీ లో నూతనంగా నిర్మించిన శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మరియు మహాగణపతి మానసాదేవి సమేత శివ నాగేశ్వర స్వామి, కాలభైరవ, నవగ్రహ, ధ్వజస్తంభం, శికర కలశ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం వేదమూర్తులు బ్రహ్మశ్రీ పడకండ్ల వెంకటాచార్య గురుకుల్ గారి కరకమలముల మీదుగా జరిగిన యంత్ర ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,దేవాలయం చైర్మన్ టంగుటూరి నాగరాజు,జనరల్ సెక్రటరీ చంద్రారెడ్డి,ట్రెజరర్ ప్రవీణ్ కుమార్ మరియు పలువురు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# పేదవారికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

- మూడో వార్డులో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక
- మూడవ వార్డు కౌన్సిలర్ పల్లె లావణ్య సురేందర్ రెడ్డి



**చౌటుప్పల్, ఏప్రిల్ 2, క్రైమ్ మిర్రర్ :** ప్రజా పాలన ప్రగతి నివేదిక ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రధాన లక్ష్యమని 3వ వార్డు కౌన్సిలర్ పల్లె లావణ్య సురేందర్ రెడ్డి అన్నారు. గురువారం పురపాలక పరిధి లింగోజిగూడెం 3వ వార్డులో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా వార్డు సభ నిర్వహించారు. ఈ సభకు వార్డు కౌన్సిలర్ పల్లె లావణ్య సురేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సభలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వార్డు ప్రజలతో ఆమె చర్చించారు. అర్హులైన ప్రతి పేదవారికి పథకాలు అందే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. వార్డు సభలు ప్రజల సమస్యల పరిష్కారం కోసం మార్గాలవుతాయని సూచించారు. అనంతరం ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలపై ప్రజలతో చర్చ నిర్వహించి లబ్ధిదారుల పేర్లను వార్డు ప్రత్యేక అధికారి సంతోష్ చదివి వినిపించారు. ఇందిరమ్మ ఇండ్లు మహాలక్ష్మి గృహ జ్యోతి ఆసరా పెన్షన్ కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ మహిళా శక్తి రైతు భరోసా మహిళా సంఘాల వడ్డీ రుణాలు ఆయా సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లింగోజిగూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పర్నె శివా రెడ్డి, మాజీ కౌన్సిలర్ బండమీది మల్లేష్, పుర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కళ్లెం దయాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బండమీది వెంకటేష్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు తొర్పునూరి శ్రీకాంత్ గౌడ్, నాయకులు యాదయ్య, క్రాంతి, నవీన్ యాదవ్, అంజయ్య, సునీల్, బాలమల్లేష్, శివ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కాటేదాన్ డివిజన్‌లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**శోభాయాత్రలో పాల్గొన్న బిఆర్ఎస్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ కురుమ**

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** హనుమాన్ జయంతి సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్‌లో వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని పలు దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు..డివిజన్ పరిధిలోని ఆదర్శ నగర్, సాయిబాబా నగర్, బాబుల్ రెడ్డి నగర్, కాటేదాన్, మైలర్ దేవ్ పల్లి బస్తీలలో నిర్వహించిన కార్యక్రమాల్లో కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ కురుమ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన వివిధ దేవాలయాలను సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మధ్యాహ్నం డివిజన్ వ్యాప్తంగా నిర్వహించిన భారీ హనుమాన్ శోభాయాత్రలో వెంకటేష్ కురుమ స్వయంగా పాల్గొని కార్యకర్తలు, భక్తులను ఉత్సాహపరిచారు. "జై శ్రీరామ్", "జై హనుమాన్ నినాదాలతో కాటేదాన్ వీధులు మారుమోగాయి. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ, "భక్తి భావం మనుషుల్లో క్రమశిక్షణను, ఐక్యతను పెంపొందిస్తుంది. హనుమంతుడి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేందర్, శ్రీను, కొంపల్లి జగదీష్ నేత, రామస్వామి, ఆనంద్, బాల్‌రాజ్, అశోక్, వెంకటేష్, వెంకటరమణ, భగవాన్ దాస్, జె. సునీల్, రిషి, బీంశప్ప, శేఖర్, భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో ఘనంగా హనుమాన్ జన్మోత్సవ శోభాయాత్ర

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** శంషాబాద్‌లో హనుమాన్ జన్మోత్సవాన్ని పురస్కరించుకుని బాబు రమేష్ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. శివ హనుమాన్ దేవాలయం (జెండా చౌరస్తా) నుండి సిద్ధాంతి హనుమాన్ దేవాలయం వరకు ఈ శోభాయాత్ర సాగింది. ఈ సందర్భంగా కరాటే మల్లేష్ టీం కర్రసాము విన్యాసాలతో ప్రేక్షకులను అలరించింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి భావంతో శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మరియు ఆర్టీఐ కన్సల్టెంట్ శ్రావణ్ గౌడ్ కూడా పాల్గొన్నారు. అలాగే శంషాబాద్ ప్రాంతానికి చెందిన ముఖ్య నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ శోభాయాత్రతో శంషాబాద్ ప్రాంతం భక్తి మయ వాతావరణంతో మార్మోగింది....



# మల్లారెడ్డిగూడెం గ్రామపంచాయతీలో "ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక" - గ్రామసభ

- ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు గురించి వివరించిన-సర్పంచ్ అన్నం మల్లేష్



**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 02(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల ప్రకారం "ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యచరణ ప్రణాళికలో భాగంగా మల్లారెడ్డి గూడెం గ్రామపంచాయతీలో సర్పంచ్ అన్నం మల్లేష అధ్యక్షతన ప్రజా పాలన గ్రామసభ నిర్వహించడం జరిగింది. సభ యందు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించడం జరిగింది. ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రజల ముందు వినిపించడమైనది. సర్పంచ్ అన్నం మల్లేష మాట్లాడుతూ ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలు అన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని కోరుతూ మల్లారెడ్డిగూడెం గ్రామ అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల పనులను చేపడతానని, ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుటకు కృషి చేస్తానని, గ్రామంలోని పౌరులందరూ గ్రామ అభివృద్ధి కోసం తమవంతుగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరడం జరిగింది. సమావేశం నందు మల్లారెడ్డిగూడెం గ్రామం నందు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్న లబ్ధిదారుల వివరాలు తెలియజేయడం జరిగింది. వారి అభిప్రాయాలు సూచనలను తెలుసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు, సర్పంచ్ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి, గ్రామస్థాయి ఉద్యోగులు అధికారులు, గ్రామ పెద్దలు, నాయకులు ,మహిళా సంఘాల సభ్యులు యువజన సంఘాలు ,ప్రజలందరూ పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి తమ అభిప్రాయాలను తెలపడం జరిగింది.

# మెట్ల బావి పార్క్ ప్రారంభోత్సవం చేసిన పిఏసీ చైర్మన్ ఎమ్మెల్యే గాంధీ...



- కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ గారు.....

**కొండాపూర్ క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ"లో భాగంగా కొండాపూర్ డివిజన్ పరిధిలోని మాధవ హిల్స్ కాలనీలో రూ.95 లక్షల రూపాయలు అంచనా వ్యయంతో అభివృద్ధి చేసిన మెట్ల బావి పార్క్ ను గురువారం ముఖ్య అతిథులుగా పి.ఏ.సీ చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ , కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి ప్రారంభోత్సవం చేశారు. అభివృద్ధి చేసిన ఈ పార్క్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా అమలు చేస్తోందని తెలిపారు. కాలనీల్లో పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజలకు విశ్రాంతి, వినోదం కల్పించేందుకు ఈ విధమైన పార్కులు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ.. కొండాపూర్ ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు ఇంజనీరింగ్ విభాగం ఈఈ శిరీష, వర్క్ ఇన్స్పెక్టర్ రవి, సీనియర్ నాయకులు, శ్రీనివాస్ యాదవ్,సుద్దపల్లి విజయకృష్ణ, షేక్ చాంద్ పాషా, మంగళరావు తిరుపతి పటేల్, మారబోయిన రాజు యాదవ్, యూసఫ్, గోపి, కచ్చావా దీపక్, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 6వ తేదీన పోచంపల్లి పట్టణంలో నిర్వహిస్తున్న "మూసీ ప్రక్షాళన – గోదావరి జలాల సాధన" సదస్సును జయప్రదం చేయండి

### గూడూరు అంజిరెడ్డి పిలుపు

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 02(క్రైమ్ మిర్రర్):** పోచంపల్లి పట్టణంలో ఈ నేల 6, 7 తేదీలలో రైతు సంఘం జిల్లా 3వ మహాసభలు నిర్వహిస్తున్న సందర్భంగా 6వ తేదీన పోచంపల్లి పట్టణంలోని జి.బి.ఆర్ గార్డెన్ లో "మూసీ ప్రక్షాళన – గోదావరి జలాల సాధన" పై నిర్వహిస్తున్న సెమినార్ లో రైతులు, వృత్తిదారులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రైతు సంఘం సీనియర్ నాయకులు, ఆహ్వాన సంఘం అధ్యక్షులు గూడూరు అంజిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక రైతు సంఘం మండల కార్యాలయంలో సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ " కరపత్రం " ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ ఒకనాడు మూసీ నీరు స్వచ్ఛమైన త్రాగునీరుగా, సాగునీరుగా ప్రజలకు ఉపయోగపడిన జీవనదిగా విరసిల్లినదని తెలిపారు. కానీ పాలకుల విధానాల వల్ల, పరిశ్రమల పెట్టుబడిదారుల లాభాల కోసం పరిశ్రమల నుండి నిలబడి విషపు నీళ్లను, చెత్త, చెదారాన్ని , రసాయనిక వ్యర్థాలను మొత్తము మూసీ ప్రాజెక్టులో కలపడం వల్ల మూసీ జలాలు మొత్తము విషముగా మారాయని ఆవేదన వెలిబుచ్చారు. ఈ విషపు జలాలతో యాదాద్రి జిల్లాలోని 8 మండలాల్లో రైతులు, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రధానంగా పోచంపల్లి ప్రాంతం 90 శాతం పైగా మూసీ విషపు నీళ్లతో విషముగా మారిందని అన్నారు. ఈ ప్రాంత రైతాంగం, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు, మత్స్య కార్మికులు, పాడి రైతులు, గీత కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజలు అనారోగ్యాల పాలై ప్రాణాలు




కూడా కోల్పోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా మూసీ విషపు జలాలను అరికట్టి గోదావరి జలాలను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రత్యామ్నాయ గోదావరి జలాల కోసం ఈనెల 6న ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్న సదస్సుల్లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని అంజిరెడ్డి కోరారు. ఈ సదస్సులో ఆల్ ఇండియా కిసాన్ సభ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి, మూసీ ప్రక్షాళన గోదావరి జలాల పోరాట వేదిక గౌరవ అధ్యక్షులు పిట్టల శ్రీశైలం, జిల్లా కో – కన్వీనర్ ఎండి జహంగీర్, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్ రెడ్డి, మాటూరి బాలరాజు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా, రైతు సంఘం జిల్లా జిల్లా సహాయ కార్యదర్శి కొట రామచంద్రారెడ్డి పాల్గొని మాట్లాడుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పగిళ్ల లింగారెడ్డి, సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగాహనుమాన్ జయంతి వేడుకలు

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఉమ్మడి మాదాపూర్ డివిజన్ పరిధిలోని గుట్టల బేగంపేట్‌లోని జి బి డబ్ల్యు వై యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హనుమాన్ జయంతి వేడుకల్లో ఉమ్మడి మాదాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రాహుల్, లక్ష్మణ్, అశోక్, దిగంబర్, విజయ్, నీలేష్, పృథ్వీ,నాని,అఖిల్,బన్నీ,అనిల్, శ్రీకాంత్, సునీల్,, బంటి తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. ఆ హనుమంతుని ఆశీస్సులు అందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని నిర్వాహకులు తెలియజేశారు.

# తెలంగాణ సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ గా యన్ ఆర్ బాబు




**హైదరాబాద్ ఏప్రిల్ 2, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** రిటైర్డు బ్రిగేడియర్ యన్ ఆర్ బాబు తెలంగాణ సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ గా నియామకం అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘం అసోసియేషన్ తరపున అభినందనలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర మాజీ సైనికుల సమస్యలు వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘం . అధ్యక్షులు ఎస్ గంగరాజు, శివసాగర్, హకీమ్ ,సూర్య రావు, రాజ్ కుమార్, వెంకటేశ్వర్లు, వీరేశం, చంద్రశేఖరు,అనురాధ, తోటి మాజీ సైనికులు ఉద్యోగులు పాల్గొని యన్ ఆర్ బాబు ను సన్మానించారు.

# మెట్ల బావి పార్క్ ప్రారంభోత్సవం చేసిన పిఏసీ చైర్మన్ ఎమ్మెల్యే గాంధీ...



### కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్.....

**కొండాపూర్ క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ"లో భాగంగా కొండాపూర్ డివిజన్ పరిధిలోని మాధవ హిల్స్ కాలనీలో రూ.95 లక్షల రూపాయలు అంచనా వ్యయంతో అభివృద్ధి చేసిన మెట్ల బావి పార్క్ ను గురువారం ముఖ్య అతిథులుగా పీ.ఏ.సీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ , కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి ప్రారంభోత్సవం చేశారు. అభివృద్ధి చేసిన ఈ పార్క్‌నుఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా అమలు చేస్తోందని తెలిపారు. కాలనీల్లో పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజలకు విశ్రాంతి, వినోదం కల్పించేందుకు ఈ విధమైన పార్కులు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ.. కొండాపూర్ ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు ఇంజనీరింగ్ విభాగం ఈఈ శిరీష, వర్క్ ఇన్స్పెక్టర్ రవి, సీనియర్ నాయకులు, శ్రీనివాస్ యాదవ్,సుద్దపల్లి విజయకృష్ణ, షేక్ చాంద్ పాషా, మంగళరాపు తిరుపతి పటేల్, మారబోయిన రాజు యాదవ్, యూసఫ్, గోపి, కచ్చావా దీపక్, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# బివిఆర్ఐటి లో ఉల్లాసంగా 'అథినీస్ 2ఖ26' వేడుకలు

**నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 02::** నర్సాపూర్‌లోని బి.వి.రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో 'అథినీస్ 2ఖ26' పేరుతో నిర్వహించిన సాంస్కృతిక వేడుకలు గురువారం సాయంత్రం ఘనంగా, ఉల్లాసవంతంగా సాగాయి. విద్యార్థుల ఉత్సాహం, కళాత్మక ప్రదర్శనలతో కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల ప్రిన్సిపాల్ డా. సంజయ్ దూబే, డైరెక్టర్ డా. లక్ష్మీ ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువులకు మాత్రమే పరిమితం కాకుండా, మానసిక ఉల్లాసం కోసం ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు అవసరమని తెలిపారు. ప్రతి ఏడాది ఖర్చుతో సంబంధం లేకుండా విద్యార్థుల ఆనందం కోసం ఈ తరహా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. సంగీత నృత్య కార్యక్రమాల్లో ప్రముఖ ప్లేబ్యాక్ గాయకులు రామ్ మిరియాల, గాయని కుమారి రీనా లిసా పాల్గొని క్లాసికల్ మరియు వెస్ట్రన్ పాటలతో విద్యార్థులను అలరించారు. డీజే డాన్స్ ప్రోగ్రామ్‌లు విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని నింపాయి. ఈ వేడుకలో సంగీత దర్శకుడు వివేక్ సాగర్, గాయని కృతి, ప్లేబ్యాక్ సింగర్ కళ్యాణ్ వసంత్, సంగీత దర్శకుడు శాండిల్య పిసాపతి తదితరులు పాల్గొని విద్యార్థుల ప్రదర్శనలను ప్రోత్సహించారు. నృత్య పోటీలకు డాక్టర్ శ్రావ్య మానస న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. అథినీస్ 2ఖ26 కన్వీనర్‌గా



డాక్టర్ బి. బంగారు రాజు, డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. కళాశాల మేనేజర్ బి. బాపి రాజు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ టి.ఎల్.ఎన్. సురేష్ పర్యవేక్షణలో వేడుకలు విజయవంతంగా సాగాయి. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాధిపతులు, డీన్లు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సాహభరిత వాతావరణంలో 'అథినీస్ 2ఖ26' విజయవంతంగా ముగిసింది.

# ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ కష్టాలకు 'షేరింగ్' తోనే చెక్

- మాదాపూర్ పోలీసుల సర్వేలో ఆసక్తికర అంశాలు....

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** ఐటీ హబ్ పరిధిలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని అరికట్టే వ్యూహంలో భాగంగా, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ ఆదేశాల మేరకు మాదాపూర్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక క్షేత్రస్థాయి సర్వే నిర్వహించారు. ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్ పర్యవేక్షణలో సైబర్ టవర్స్ పరిసరాల్లో మార్నింగ్ పీక్ అవర్‌లో చేపట్టిన ఈ మాన్యువల్ సర్వేలో విస్తుపోయే నిజాలు వెల్లడయ్యాయి. కేవలం ఒక గంట వ్యవధిలోనే రోడ్డుకు నాలుగు వైపులా కలిపి ౹10,138 మంది సింగిల్ రైడర్లు (వాహనంలో ఒక్కరే ప్రయాణించేవారు) ప్రయాణించగా, డబుల్ రైడర్లు కేవలం 3,584 మంది మాత్రమే ఉన్నట్లు గుర్తించారు. అంటే డబుల్ రైడర్ల కంటే సింగిల్ రైడర్లు 6,554 అధికంగా ఉండటం వల్ల రహదారులపై వాహనాల సంఖ్య అనూహ్యంగా పెరిగి తీవ్రమైన ట్రాఫిక్ జామ్‌లకు దారితీస్తోందని ఈ సర్వేలో స్పష్టమైంది. ఒక్కొక్కరు ఒక్కో వాహనంపై ప్రయాణించడం వల్ల ట్రాఫిక్ రద్దీ పెరగడమే కాకుండా, వ్యక్తిగతంగా కూడా ప్రయాణికులు అనేక ఇబ్బందులకు లోనవుతున్నారని పోలీసులు పేర్కొన్నారు. ప్రయాణ సమయం వృథా కావడంతో పాటు అదనపు ఇంధన ఖర్చులు, ప్రమాదాల రిస్క్ మరియు శారీరక అలసట వంటి సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు. దీనికి తోడు వాహనాల నుండి వెలువడే కార్బన్ ఉద్గారాల వల్ల పర్యావరణ కాలుష్యం పెరిగి



ప్రజారోగ్యంపై ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇవన్నీ తెలిసినప్పటికీ, అధిక శాతం మంది ఒంటరిగా ప్రయాణించడానికే మొగ్గు చూపడం ఆశ్చర్యకరమని, ఈ ధోరణి మారాల్సిన అవసరం ఉందని పోలీసులు అభిప్రాయపడ్డారు. ఈ సర్వే కార్యక్రమంలో ట్రాఫిక్ ఏడీసీపీ-× హనుమంతరావు, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, మాదాపూర్ ఎస్‌హెచ్ఓ శ్రీధర్ కుమార్, ఆర్.ఐ శ్రీకాంత్, ఎస్ఐలు టీవీ రావు, రాములు మరియు సిబ్బంది పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ఐటీ ఉద్యోగులు మరియు సాధారణ పౌరులు తమ ప్రయాణాల్లో చిన్నపాటి మార్పులు చేసుకోవడం ద్వారా ట్రాఫిక్ రహిత సైబరాబాద్‌ను నిర్మించవచ్చని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని అధికారులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# కాట శ్రీనివాస్ గౌడ్ "సవాలును భగ్నం" చేసిన పోలీసులు

- శివాలయానికి వెళ్లకుండా కాట శ్రీనివాస్ గౌడ్ కి అడ్డు కట్ట
- శివాలయ ఛాలెంజ్ డే రోజు హై డ్రామా... కాట గృహనిర్బంధం, కార్యకర్తల ఆందోళన
- గుడిలో తేల్చుకుందాం అన్న కాటడ ఇంటి దగ్గరే పోలీసులు కట్టడి
- తోపులాట లో కాట శ్రీనివాస్ కి స్వల్ప గాయాలు
- ఛాలెంజ్ డేనే ట్విస్ట్-కాటను అడ్డుకుని గృహనిర్బంధం చేసిన పోలీసులు
- పటాన్ చెరులో టెన్షన్ తార స్థాయికి కాటను నిలువరించిన పోలీసులు, తోపులాట
- శివాలయానికి బయలుదేరిన కాటకు అడ్డుకట్ట వేసి నార్సింగ్ పీఎస్‌కు తరలింపు

**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 02:** పటాన్ చెరు నియోజకవర్గంలో రాజకీయ ఉద్రిక్తత గురువారం తారాస్థాయికి చేరింది. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్‌ను పోలీసులు శివాలయానికి వెళ్లకుండా అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఆయన నివాసం వద్ద తెల్లవారుజాము నుంచే పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేసి గృహనిర్బంధం చేశారు. బుధవారం నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పై కాట శ్రీనివాస్ గౌడ్ సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. భూ వ్యవహారాలు, మార్కెట్ లైసెన్సుల జారీ లో కోట్ల రూపాయల స్కాం జరిగిందని ఆరోపిస్తూ, "నువ్వా..! నేనా..!" అంటూ శివాలయంలో తేల్చుకుందామని ఓపెన్ ఛాలెంజ్ విసిరారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం శివాలయానికి వెళ్లేందుకు కాట శ్రీనివాస్ గౌడ్ సిద్ధమయ్యారు. అయితే పోలీసులు ముందస్తు చర్యగా ఆయనను అడ్డుకున్నారు. శివాలయం వైపు వెళ్లేందుకు ప్రయత్నించగా, పోలీసులు నిలువరించడంతో కాంగ్రెస్ కార్యకర్తలు మరియు పోలీసుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తర్వాత కాట శ్రీనివాస్ గౌడ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని నార్సింగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. చర్చకు వెళ్లకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, కాట శ్రీనివాస్ గౌడ్ తన ప్రెస్ మీట్‌లో గూడెం మహిపాల్ రెడ్డి పై తీవ్ర వ్యాఖ్యలు చేస్తూ.. "మా కుటుంబం మచ్చలేనిది" అని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులను రాజకీయాల్లోకి లాగడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. "మా వదినది నాది ఒకే కుటుంబంద మాలో ఎవరి పరువు పోయినా ఒకటే" అంటూ భావోద్వేగంగా స్పందించారు. మరోవైపు, గూడెం మహిపాల్ రెడ్డి పై చేసిన భూ ఆరోపణలు, మార్కెట్ లైసెన్సుల వ్యవహారంలో స్కాం ఆరోపణలు





రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ పరిణామాలతో పటాన్ చెరులో కాట-గూడెం మధ్య వివాదం మరింత ముదురే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఇల్లు కూల్చేసింది..! వృద్ధుడిని తన్నింది..!

**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 02:** సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మండలం పటేల్‌గూడలో ఇందిరమ్మ ఇల్లు కూల్చివేత ఘటన తీవ్ర వివాదాస్పదంగా మారింది. రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ) సంగీత ఆధ్వర్యంలో జరిగిన ఈ కూల్చివేతపై బాధితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాధితుల వివరాల ప్రకారం, దాదాపు 70 సంవత్సరాలుగా తమ కుటుంబం అదే స్థలంలో నివసిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం రూఫ్ లెవల్ వరకు పూర్తయిన సమయంలో అకస్మాత్తుగా అధికారులు చేరుకుని ఇల్లు కూల్చివేసినట్లు ఆరోపించారు. ఈ సందర్భంగా ఒంటరి మహిళ చెల్లి పై దురుసుగా ప్రవర్తించడమే కాకుండా, ఆమె తాత శేరికారి యదయ్య అనే వృద్ధుడిని కాలితో తన్నినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా ఆగ్రహాన్ని రగిలించింది. ఇల్లు నిర్మాణానికి లక్షల రూపాయలు ఖర్చు చేసినప్పటికీ, ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా కూల్చివేయడం అన్యాయమని బాధితులు వాపోతున్నారు. ఇక గ్రామ కార్యదర్శి భవాని ఇల్లు మంజూరు చేసి నిర్మాణానికి అనుమతి ఇచ్చినట్లు, అంతేకాకుండా ఆ ఇంటికి ముగ్గు కూడా వేసినట్లు స్థానికులు తెలిపారు. అయినప్పటికీ ఆ విషయాన్ని పట్టించుకోకుండా ఆర్ఐ సంగీత కూల్చివేతకు పాల్పడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే కాకుండా బాధితులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆర్ఐ సంగీత హెచ్చరించినట్లు వారు తెలిపారు. "ఇదేనా ప్రజా పాలన..?" అంటూ బాధితులు ప్రశ్నిస్తూ... ఈ ఘటనపై ఉన్నతాధికారులు విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే అధికారులు ఇంత నిజాయితగా పనిచేయడం సంతోషమే అయినప్పటికీ పేదల ఇండ్లను కూల్చడం లో అత్యుత్సాహం చూపిస్తున్నారు. గత నాలుగైదు రోజుల నుండి కాట శ్రీనివాస్ గౌడ్ స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పై ఆరోపణలు చేస్తున్నాడు. తన వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయి అని చెబుతున్నాడు. అయినప్పటికీ ఇప్పటి వరకు ఏ అధికారి కూడ స్పందించడం లేదు. అదే పేదలు తమ స్థలంలో ఇల్లు కట్టుకుంటే మాత్రం ఇది ప్రభుత్వ భూమి అని వచ్చి నిర్దాక్షిణ్యంగా కూల్చివేశారు. అంటే పెద్దలు ఏది చేసినా తప్పు లేదు కాని వారి స్థలంలో వారు ఇల్లు కట్టుకుంటే తప్పు అయిందట మన ఆర్ఐ సంగీత కి. రెవెన్యూ అధికారి సంగీత వివరణ: పటేల్ గూడ లో 164/1 సర్వేనంబర్ లో ఇందిరమ్మ ఇల్లును కూల్చడం పై వివరణ కోరగా ఆమె చాల ఘాటుగా స్పందించారు. వారు ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని చెప్పారు. అందుకే వారి ఇల్లు కూల్చామని చెప్పారు. మా విఆర్‌ఏ ల పై బాధితులు దురుసుగా ప్రవర్తించారని చెప్పారు. వారి పై పోలీసు కేసు కూడ పెడుతామని హెచ్చరించారు.



